విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
మంగళవారం 26, డిసెంబరు 2023 4పేజీలు



టీడీపీ పాలనలోనే బలిజల అభ్యున్నతికి కృషి:మాజీమంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు టౌన్‌హాల్‌లో అట్టహాసంగా రాయలసీమ బలిజ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు హాజరయ్యారు. రాయలసీమ బలిజల ఆత్మగౌరవ సభను నారాయణ దంపతులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మెరిట్ కలిగిన పేదవిద్యార్థులకు ఉపకార వేతనాలతో పాటు పలువురికి బలిజ బంధు పురస్కారాలు, ప్రతిభపురస్కారాలను అందజేశారు. ఈ క్రమంలో నారాయణ, రమాదేవి దంపతులను ప్రత్యేకంగా రాయలసీమ బలిజ మహాసభ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం సభ నిర్వాహకులను నారాయణ శాలువాలు కప్పి సన్మానించారు. రాయలసీమ బలిజ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు జిల్లాతో పాటు అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు పాల్గొన్నారు. వారందరినీ మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులు ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ బలిజ, కాపుల అభ్యున్నతికి టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారని తెలిపారు. నెల్లూరులో ప్రత్యేకంగా బలిజ భవనంతో పాటు అనుసంధానంగా ఎంతో సౌకర్యవంతంగా హాస్టల్‌ను సైతం ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బలిజలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోగా అర్థాంతరంగా కొంతమేర ఆగిన నెల్లూరు బలిజ భవన్‌ను టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని మాట ఇచ్చారు. ఈ క్రమంలో రాయలసీమ బలిజ మహాసభ ఆధ్వర్యంలో పేదబడుగు బలహీనవర్గాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పలు సేవ కార్యక్రమాలతో పాటు ప్రతిభావంతులకు పురస్కారాలు, ప్రోత్సాహకాలు అందజేయడం గొప్పవిషయమని నిర్వాహకులను ఆయన కొనియాడారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నతస్థితికి ఎదగాలని సూచించారు. అలాగే మంచిమంచి కార్యక్రమాలు నిర్వహించాలని సభ నిర్వాహకులకు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో అందరు తెలుగుదేశంపార్టీకి మద్దతు ఇచ్చి అఖండ మెజార్టీతో గెలిపించాలని నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మామిడాల మధురాయలసీమ బలిజ మహాసభ నిర్వాహకులు, పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్

అధికారులపై విచారణ జరపాలి సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతిపై విచారణ జరపాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు. నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జామాయిల్ టెండర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు కోట్లాది రూపాయల ధనాన్ని ప్రభుత్వానికి దక్కకుండా చేస్తున్నారని దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ నిర్వహించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కావలి సౌత్, కావలి నార్త్, నాయుడుపేట తదితర ప్రాంతాలలో జామాయిల్ కర్ర టన్నుకు ప్రభుత్వం 3400 రూపాయల ధర నిర్ణయించగా కొంతమంది అధికారులు సిండికేట్ గా కాంట్రాక్టర్లు కుమ్మక్కై కేవలం 3460 రూపాయలకే టెండర్లను వేసి ఆమోదించడం జరిగింది అయితే వాస్తవానికి ఇవి ఇంకా అమ్ములు పరచలేదు దీనికి కారణం అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఈ ధరను ఇంకా తగ్గించి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే విధంగా చూస్తున్నారని ఆయన ఆరోపించారు ఇదే ఇది జామాయిల్ కర్ర ఆగస్టులో ఏలూరు తదితర ప్రాంతాలలో ప్రైవేట్ వ్యక్తులకు కొనుగోలు చేయగా కర్ర టన్నుకు 5,510 రూపాయల నుండి 6,200 రూపాయల వరకు విక్రయాలు జరిగాయి అయితే ప్రస్తుతము, నెల్లూరు జిల్లాలో 1.72 లక్షల టన్నుల జామాయిల్ కర్ర అత్యంత రహస్యంగా రవాణా అవుతుందని కనుక రాష్ట్ర ప్రభుత్వం దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది అలాగేఈ కుంభకోణములో పలువురు ఉన్నతస్థాయి అధికారులు కూడా ప్రమేయం ఉన్నదని తెలుస్తోంది కనుక రాష్ట్ర ప్రభుత్వం తక్షణం దీనిపై విచారణ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లా సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు గంగపట్నం రమణయ్య షేక్ షాన్ వాజ్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, రైతు సంఘం నాయకులు నారాయణ, పముజుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలం, కోడూరు గ్రామంలోని వేళాంగిణి మాత చర్చి నందు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన మంత్రి కాకాణి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు యేసయ్య రూపంలో దివి నుండి భువికి దిగివచ్చిన అతి పవిత్రమైన రోజు ప్రజలు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా భక్తిశ్రద్ధల మధ్య క్రిస్మస్ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ."మానవాళికి ఏసుక్రీస్తు ఇచ్చిన సందేశం అనేది ఎప్పటికీ, ప్రతి ఒక్కరికీ చిరకాలం చిరస్థాయిగా గుర్తుంచుకోవాల్సిన అంశమని పేర్కొన్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి .సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని తోటపల్లి గూడూరు మండలం, కోడూరు గ్రామంలో ఉన్నటువంటి వేళాంగిణి మాత చర్చి నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి డా॥ కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించినమంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ ఏసు క్రీస్తు జన్మదినం సంధర్భంగా అనేక మంది ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉంది అని అన్నారు.కోడూరు గ్రామంలోని వేళాంగిణి మాత పుణ్యక్షేత్రంలో క్రిస్మస్ వేడుకల్లో స్థానిక శాసన సభ్యులుగాపాల్గొనడంనా అదృష్టం అన్న మంత్రి కాకాణి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ చేస్తూ, అనేక రకాలైనటువంటి మతాలు, వర్గాలు, అనేక రకాలైనటువంటి పూజలు, ప్రార్ధనలు, పురస్కారాలు భారతదేశానికి మాత్రమే సొంతమైనదన్న మంత్రి కాకాణి భిన్నత్వంలో ఏకత్వం కింద విభిన్నమైనటువంటి జాతులు, మతాలు, కులాలు, వున్నటువంటి అందరం మతసామరస్యంతో పరస్పరం గౌరవించుకుంటూ ప్రతి ఒక్కరం పూజ చేసుకోవడంలో, ప్రార్థించుకోవడంలోని విధానంలో మార్పులు వుండచ్చుగాని, అంతిమంగా కోరుకునేది ముక్తిని ప్రసాదించమని అన్న మంత్రి కాకాణి ప్రపంచవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగని రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరితపిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కీ అలాగే సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల మీద ముఖ్యంగా రైతాంగం మీద ఏసుక్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలనివేడుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఆడుదాం ఆంధ్రా"ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించండి

- కమిషనర్ వికాస్ మర్మత్,

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లా వ్యాప్తంగా "ఆడుదాం ఆంధ్రా" క్రీడల పోటీలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా పోటీల నిర్వహణ ఏర్పాట్లను కమిషనర్ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ఈనెల 26 నుంచి శ్రీకారం చుట్టనుందని, ఇందులో భాగంగా క్రీడాకారుల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ముందస్తుగా రెండు రోజులపాటు ప్రారంభోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1.8 లక్షల మంది క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేందుకు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 333 మైదానాలను క్రీడలకు అనువుగా సిద్ధం చేసినట్లు చెప్పారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ ఆటల్లో పోటీలు ఉంటాయని, విజేతలకు నగదు పురస్కారాలతో పాటు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేస్తామన్నారు. క్రీడాకారులు పెద్దఎత్తున ఈ ఆటల పోటీల్లో పాల్గొని మంచిపేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈనెల 26 నుంచి ఫిబ్రవరి పదో తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, క్రీడల నిర్వహణ అధికారి యతిరాజ్, సచివాలయాల కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న అడిషనల్ ఎస్పీకి ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు పదోన్నతి పొంది బదిలీపై వెళుతున్న అడిషనల్ ఎస్పీ కి ఘన ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ ఇతర అధికారులు. విజిలెన్స్ ఎస్పీ పదోన్నతి పొంది, బదిలీపై వెళుతున్న డి.హిమవతి . కచ్చితత్వం, ముందు చూపు ధోరణితో అడ్మినిస్ట్రేషన్ విధులు సమర్ధవంతంగా విధులు నిర్వహించారని అభినందించిన యస్.పి. జిల్లాలో 16.05.2022 న బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి జిల్లాలో19 నెలల పాటు విధులు నిర్వహించారు.అత్యున్నత స్థాయికి చేరుకోవాలనిఆకాంక్షించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా యస్.పి. పోలీసు అధికారులు. జిల్లాలోచాలా విషయాలు నేర్చుకున్నాను. సహకరించిన అందరికీ, ప్రత్యేకించి యస్పికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన విజిలెన్స్ యస్పిమీ తోడ్పాటు మరువలేనని సంతోషం వ్యక్తం చేసి, ఎస్పీని సహచరులను, అధికారులను విడిచి వెళుతున్నందుకు విచారం వ్యక్తం చేసారు.అనంతరం అడిషనల్ ఎస్పీ.(క్రైమ్), అడిషనల్ ఎస్పీ లీగల్ అడ్వయిజం మాట్లాడుతూ చాలా సరదాగా కలిసి మెలిసి సమన్వయంతో విధులు నిర్వహించామని, ముందు ముందు బాగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఇతర అధికారులు మాట్లాడుతూ, కింది స్థాయి సిబ్బంది నుండి అధికారుల వరకు ఎంతో చక్కగా విధులు నిర్వహించేలా తగిన సూచనలు చేసేవారని అభినందించారు. అనంతరం జిల్లాలో వారి సేవలను కొనియాడి, పదోన్నతి పొంది బదిలీపై వెళుతున్న ఎస్పీని శాలువాతో సత్కరించి, మెమెంటోలు అందజేసి ఘన వీడ్కోలు పలికిన జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణం 22 వ వార్డు సుల్తాన్ మొహిద్దీ నగర్ లో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ టిడిపి మినీ మేనిఫెస్టోను వివరిస్తూ, రాబోయే ప్రభుత్వంలో చేపట్టబోయే పథకాల ద్వారా ఒక్కొక్క కుటుంబానికి జరగబోయే లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు భాస్కరుని సుధాకర్, నాయకులు రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

యుగపురుషుడు వాజ్ పేయ్

: బిజెపి నియోజకవర్గ ఇన్ చార్జి కంది

విశాలాంధ్ర-ఆత్మకూరు : దేశాన్ని అభివృద్ధిలో నడిపిన యుగపురుషుడు, భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ అని ఆయన జన్మదినాన్ని సుపరిపాలనా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని బిజెపి నియోజకవర్గ ఇన్ చార్జి కంది మల్లికార్జునరెడ్డి అన్నారు. సోమవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని బట్టేపాడు గ్రామంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంది మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వాజ్ పేయ్ చేసిన సంస్కరణలు, ఆయన చూపిన మార్గంలో నేడు మన దేశ ప్రధాని నరేంద్రమోడి ఆచరిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. వారి ఆశయాలను సాకారం చేసే దిశంగా పాలన సాగిస్తుందని, మరోమారు ఆయన పాలననే ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటరమణ, రామసుబ్బయ్య, ప్రవీణ్, మధుసూధన్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూరులో...

భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్ పాయి గారి శత జయంతి సందర్భంగా ఆత్మకూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు పై కార్యక్రమములో వాజ్ పాయి గొప్పతనాన్ని ఆయన పరిపాలన గురించి స్మరించుకున్నారు అమర్ రహే వాజ్ పేయ్ కొనసాగిస్తాం వాజ్ పాయి గారి ఆశయాలను అని నినాదాలు ఇచ్చారు పై కార్యక్రమములో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, మున్సిపల్ టౌన్ అధ్యక్షులు కరటంపాటి సుధాకర్, కొల్లి శీనివాసులు నాయుడు అల్ల మధుసూదన్ ఏలూరు రాజగోపాల్ రెడ్డి ఏలూరు ప్రసాద్ మిగతా వారు పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ చేసిన ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలో క్రిస్మస్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) ఆహ్వానం మేరకు వారి ఇంటి వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు..క్రిస్మస్ పండుగ సందర్భంగా గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) ఆధ్వర్యంలో పేదలకు బట్టలు మరియు పండ్లు పంపిణీ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ లిఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండగ సందర్భంగా పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.

ఎమ్మెల్యే స్పందించకపోతే ఉద్యమం తప్పదు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో ఇటీవల కాలంలో ఆక్రమణలు జోరందుకున్నాయని, అధికార పార్టీ, ప్రతిపక్ష నాయకులు అనే తేడా లేకుండా అధికారులను చెప్పు చేతుల్లో ఉంచుకుని ప్రభుత్వ స్థలం కనిపిస్తే పాగా వేస్తున్నారని సీపీయం నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని సీపీయం పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మాజీ వైస్ చైర్మన్ షేక్ సంధాని, గంటా లక్ష్మీపతిలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో అడ్డు అదుపు లేకుండా పంట కాలువలు, ఇరిగేషన్ స్థలాలు, ఆర్ అండ్ బి స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు సాగిస్తున్నారని అన్నారు. అధికారపార్టీ నాయుకులు, అధికారులు చేసే విషయాలు ఎమ్మెల్యేకు తెలియకుండానే జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. దీనిపై ఆత్మకూరు ఎమ్మెల్యే స్పందించి చర్యలు తీసుకోకపోతే ఉద్యమం చేపడుతామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ బిల్ ప్రస్తావన లేనందున

ఎంపీ కార్యాలయాలకు తాళాలు

కాంగ్రెస్, బిజెపి, తెలుగుదేశం, వైసిపి పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

నేటి నుండి రాష్ట్రవ్యాప్త నిరసనలు ప్రారంభించిన వాల్మీకి సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు

విశాలాంధ్ర-మదనపల్లి : భారతదేశంలోని క్రిస్టియన్ సోదర, సోదరీమణులందరికీ వాల్మీకి సంఘం ఆంధ్ర ప్రదేశ్ కుటుంబ సభ్యుల తరపున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూమదనపల్లి వాల్మీకి విగ్రహం వద్ద పెద్ద సంఖ్యలో వాల్మీకులు గుమిగుడి విగ్రహానికి పాలాభిషేకం,పూజా కార్యక్రమాలతో పాటు రాజకీయ నాయకుల వైఖరి పట్ల నిరసన కార్యక్రమాలు తెలియజేశారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో వాల్మీకులు ఎస్టీ లుగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్లో 8 జిల్లాలలో మాత్రమే బీసీలుగా రాజకీయ దాహానికి బలి అయినారని, రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీల నేతలు వాల్మీకులను మోసం చేశారని వాల్మీకులు 67 సంవత్సరాలుగా న్యాయమైన హక్కు ఎస్టీ పునరుద్ధరణ కోసం పోరాటాలు ఉద్యమాలు చేస్తూ వస్తున్న కాంగ్రెస్, బిజెపి, తెలుగుదేశం, వైసీపీ పార్టీలు ఎలక్షన్స్ ముందు హామీలు ఇచ్చి నెరవేర్చలేదని ధ్వజమెత్తారు, గత కొన్ని సంవత్సరాలుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మేధావులతో అనేక సభలు సమావేశాలు ఏర్పాటు చేసి అందరి మద్దతు కూడగట్టామని త్వరలో రాబోయే ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్స్ లో రాష్ట్రంలో ఉన్న 90 శాతం ప్రజల మద్దతుతో 175 ఎమ్మెల్యే 25 ఎంపీ స్థానాలలో అందరి ఆమోదయోగ్యంతో ఇండిపెండెంట్లుగా ఉమ్మడి అభ్యర్థులను ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సద్దల జయసింహ, యువత అధ్యక్షుడు ముఖండ్ల జగదీష్ ,రెండవ వార్డ్ మహిళా అధ్యక్షురాలు అరవ నిర్మాలమ్మ, వైయస్సార్ కాలనీ బొంతల రామకృష్ణ, ఒకటవ వార్డు గౌరవాధ్యక్షుడు ఎర్ర శ్రీనివాసులు, 34 వ వార్డు అధ్యక్షుడు నరసింహులు, మాలేపాడు పుర్ర నాగరాజా, బుర్ర రవీంద్ర, వైయస్సార్ కాలనీ వారపట్ల నరసింహులు,35 వ వార్డు అధ్యక్షులు వలసల శ్రీనివాసులు, ఆటో యూనియన్ అధ్యక్షుడు నరసింహులు ,నక్కలకోట ప్రొద్దుటూరు రామప్ప, ఒకటో వార్డు అధ్యక్షుడు తలారి గంగాధర, వైయస్సార్ కాలనీ మనోహర, బి వెంకటరమణ, గౌతమి నగర్ పూర్ల చలపతి, వడ్డిపల్లి రాజు, వడ్డిపల్లి సాంబశివ, మనోహర పెద్దమండెం, పూల రెడ్డి శేఖర్, ఎం వెంకటరమణ, రాజమాకులపల్లి బొంత శ్యామలమ్మ, బొంత సోమశేఖర్, జి వెంకటరమణ, మన నరసింహులు, ఎం నాగరాజా, పి మహేష్, బి రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

ఆశా వర్కర్ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి : కుటుంబీకులు మందలించడంతో నిద్ర మాత్రలు మింగి ఆశా వర్కర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రామసముద్రం మండలంలోని బోయవీధిలో ఉంటున్న హారిక (22) ఆశావర్కర్గా పనిచేస్తోంది. గత కొంత కాలంగా మరొకరితో మాట్లాడుతోందని కుటుంబీకులు మందలించడంతో తీవ్ర మనస్తాపం చెందింది. జీవితం పై విరక్తి చెంది సోమవారం ఇంట్లో ఉన్న నిద్రమాత్రలు మింగింది. కుటుంబీకులు గమనించి ఆమెను చికిత్సకోసం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించడంతో ప్రాణా పాయం తప్పి కోలుకుంటోంది.

పలువురికి నివాళులు అర్పించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 18వ వార్డులో ప్రమాదవశాత్తు మృతి చెందిన షేక్ బాదుల్లా భౌతిక ఖాయానికి కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి నివాళులు అర్పించారు. సోమవారం వారి నివాసానికి వెళ్లి నివాళులు అర్పించి, ప్రమాద సంఘటనను అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే వార్డులో అకాల మరణం చెందిన మురిటి పద్మావతి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక ఖాయానికి కావ్య క్రిష్ణారెడ్డి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి: మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణం పట్టణంలోని అన్ని చర్చలలో ఘనంగా సోమవారం కృష్ణ వేడుకలు నిర్వహించినారు ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రైస్తవ సోదరులకు కృష్ణమ శుభాకాంక్షలు తెలిపారు స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చి లో నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు చర్చిలను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు పెద్ద ఎత్తున క్రిస్టియన్ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు చేశారు కార్యక్రమంలో ఆయా చర్చిల ఫాదర్లు చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఉలవపాడు : క్రిస్మమస్ సందర్భంగా కరేడు చిన్న పల్లెపాలెం చర్చిలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ప్రార్థన మందిరానికి విచ్చేసిన అందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వేడుకలో పాల్గొన్న వారికి వారి కుమార్తె అమృత వర్షిని చీరలు, దుప్పట్లు పంపిణీ చేసి వారి ఆశీస్సులు పొందడం జరిగింది. తదుపరి భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ సామ్రాజ్యం, మేనేజర్ మస్తాన్, మాజీ ఎంపిటీసీ పందలపు సుందరమ్మ, మాజీ వైస్ ప్రెసిడెంట్ పోలుబోయిన భాస్కర్, శివారెడ్డి, కరేటి కోటేశ్వరరావు, పీతా రామకృష్ణ, మాల్యాద్రి, గంజి ప్రసాదు, యాకోబు, చాపల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడిల రిలే నిరాహార దీక్షలకు యుటిఎఫ్ మద్దతు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష శిబిరంలో ముగింపులో క్రిస్మస్ కేకును కట్ చేయడం జరిగింది. ఆ సందర్భంగా కేశవ కుమారి మాట్లాడుతూ పండగ సందర్భంగా నైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే విధంగా జీతాలు పెంచే విధంగా ఆయన మనసుని మార్చాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు కమిటీ నాయకులు ఎస్ కె రహమతున్నీసా ఎస్ సరస్వతి కేశవ కుమారి పద్మ అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు కందుకూరు మండలం వివి పాలెం మండలం యుటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలియజేస్తూ అంగన్వాడీలకు మేము అండగా ఉంటామని మీ పోరాటాలు ఫలించాలని మీకు ఆర్థికంగా సహకారం అందిస్తామని తెలియజేశారు పి వెంకటేశ్వర్లు బోసు బాబు ముప్పరాజు కోటేశ్వరావు రెండు మండలాల నాయకులు పాల్గొన్నారు వారికి అంగన్వాడీల తరపున సరస్వతి గారు అంగన్వాడి టీచర్లు ఆయాలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఎస్ఎ గౌస్ జీవీబీ కుమార్ పాల్గొన్నారు.

చర్చిని సందర్శించిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ట్రస్ట్ చైర్మన్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని మసీదు పేట గ్రామంలోని క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం రాపూరు మండల వైఎస్ఆర్ సిపి నాయకులు శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ మరియు శ్రీ రాధ సమేత శ్రీ గోపాలకృష్ణ ఆలయ ధర్మకర్తలు, కార్యనిర్వాహకులు శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి సందర్శించారు వీరి తో పాటు పెంచలయ్య,కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కేకులు పంపిణీ చేసిన పసుపులేటి

విశాలాంధ్ర - కావలి : క్రైస్తవ సోదరులు అత్యంత పవిత్రతతో జరుపుకునే క్రిస్మస్ పండుగ నాడు ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటూ పసుపులేటి సుధాకర్ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ సందర్భంగా కావలి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని చర్చిలకు, క్రైస్తవ సోదరులకు దాదాపు 600 కేకులను పంపిణీ చేశారు. యేసుక్రీస్తు దీవెనలు దైవజనులపై ఉండాలని, ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించాలని కోరుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని చిల్లా కాలవ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదంలో కొల్లూరు కు చెందిన దాముతోటి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది బంధువులు తెలిపిన వివరాల ప్రకారం దాముతోటి వెంకటేశ్వర్లు ఉదయాన్నే పొలం కు సైకిల్ మీద వెళుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

పోటాపోటీగా ఏపీ స్టేట్ అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏపీ స్టేట్ అథలిటిక్స్ పోటీలను ఘనంగా నిర్వహించారు ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుండి పలువురి క్రీడాకారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల పిడి కూతల జీవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సోమవారం నాడు జరిగిన ముగింపు వేడుకలలో పోటీలలో పాల్గొని విజయం సాధించిన వారికి మెమెంటోళ్లు అందజేశారు ఓవర్ అల్ ఛాంపియన్ సిప్ నెల్లూరు దక్కించు కుంది పోటీల్లో రాణించిన సిహెచ్ గురవయ్య , కృష్ణ కృష్ణ ప్రసాద్ మురళి మల్లికార్జున్ గోవిందరావు రామారావు గోవిందరావు శశి కుమార్ అహ్మదున్నా నాగేశ్వరమ్మ నాగులు నరసయ్య, సజిత్ భాష వెంకటేశ్వర్లు మల్లికార్జున ఈశ్వరరావు సీతామహాలక్ష్మి అంజమ్మ జీవన్ కుమార్ మురళి శశికుమార్ లు పలు రంగాలలో సాధించారు వీరికి మెమెంటో లు అందజేసి సత్కరించారు.

అయ్యప్ప ఆలయంలో ఘనంగా చందనోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:వేదయపాలెం స్వామి అయ్యప్ప దేవస్థానం నందు అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయమండల పూజల సందర్భంగా చివరి మూడు రోజులు పాటు కళాభిషేకం జరుగుతుంది. తొలి రోజుసోమవారం ఘనంగా చందనోత్సవం జరిగాయి. తొలుత ఉదయం స్వామివారికి సుప్రభాతం, పాలాభిషేకం ,గణపతి హోమం,ఉష పూజ, స్వామి వారికినవ కళాశాభిషేకం, కళబ కలశ పూజ తదుపరి ప్రాకారోత్సవంగా కలశాలను గర్భగుడి వద్దకు తీసుకువెళ్లి అయ్యప్ప స్వామికి కళభాభిషేకం తంత్రులు నిర్వహించారు. ఉచ్చపూజ, శ్రీ వేలి ఉత్సవం అత్తాలపూజ, శ్రీవేలి ఉత్సవం నిర్వహించారు. మండల పూజలకు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా కుందా సూర్యనారాయణ రెడ్డి ప్రభావతమ్మ దంపతులు, ప్రదీప్ సింధూర లక్ష్మి అన్నదానం కురుగొండ్ల రామకృష్ణ ,అల్లాడి హేమ, వేలూరు మునుస్వామి, బుట్టా రంగయ్య, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి లు వ్యవహరించారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు గూడల శేషగిరిరావు ,కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గద్దం రత్నయ్య, విజయన్,కత్తి మోహనరావు, కేజీ శంకరన్ ,బొగ్గుల మురళీమోహన్ రెడ్డి పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

అటల్ బిహారీ వాజపేయి కి ఘననివాళులు

విశాలాంధ్ర -రాపూరు : దివంగత నేత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జన్మదిన సందర్భంగా సోమవారం రాపూరులో రాపూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దూడల పెంచలయ్య అద్వార్యాన అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రంలో మండల బిజెపి అధ్యక్షు డు దూడల పెంచలయ్య, ఉపాధ్యక్షులు కరిపెం సుబ్రహ్మణ్యం, కిసాన్ మోర్చా అధ్యక్షులు మాదిరెడ్డి ఆదిరెడ్డి, సెక్రటరీ కుంచం పెంచలయ్య, యువ మోర్చా అధ్యక్షులు ఎలికంటి ప్రదీపరెడ్డి, వంగపాటి పెంచలయ్య, శ్రీనివాసులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వేహద్దురాళ్ళు పీకేసిన యజమానులు -పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం: వైయస్సార్ జగనన్న భూమిరీ సర్వే భూ రక్ష ద్వారా భూములు రీసర్వే చేసి ప్రభుత్వం హద్దురాళ్ళు ఏర్పాటు చేశారు. ఈ హద్దురాళ్లు కొందరు భూ యజమానులు స్వార్థంతో ట్రాక్టర్ తో దున్నేయటం వలన వివాదాలకు దారితీస్తున్నాయి వివరాల్లోకి వెళ్తే వలేటివారిపాలెం మండలంలోని నేకునాపురం సచివాలయ పరిధిలో ఎన్ కె కండ్రిక (కాళిదాసు వారి కండ్రిక) 1/3 సర్వే నెంబరు వద్ద వేసిన హద్దు రాయి పక్క ఉన్న భూమి యజమాని ట్రాక్టర్ తో దున్నేశారు ఈ విధముగా ఇష్టానుసారంగా హద్దురాళ్ళు భూ యజమానులు తొలగించుకుంటూ పోతే గొడవలు జరిగే ప్రమాదం ఉందని, అధికారులు స్పందించి హద్దురాయి తొలగించిన వ్యక్తిపై చర్యలు తీసుకొని ప్రభుత్వము హద్దురాయి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ రి సర్వే కోట్లు ఖర్చుతో చేపట్టినది.

నేడుబాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-లింగసముద్రం: లింగసముద్రం గ్రామంలోని 59 వ నెంబర్ పోలింగ్ బూత్ పరిధిలో, కృష్ణమోహన్ హాస్పిటల్ వద్ద నుంచి ప్రారంభమవుతుంది అని టిడిపి మండల పార్టీ తెలిపింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం మరియు ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు పాల్గొంటారని టిడిపి మండల పార్టీ పేర్కొంది. తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ కమిటీలలో సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

ఘనంగా అటల్ బిహారీ వాజపేయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- మనుబోలు: స్థానిక మనుబోలు లో మండల అధ్యక్షులు ఓడూరు. శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మనుబోలు కూడలి లో సోమవారం మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి 99వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. హిందూ ధర్మం కోసం ఆయన ఎంతో పాటు పద్దారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెనమల్లి వెంకట కృష్ణారెడ్డి, ఇరగరాజువెంకయ్య, మండల ఉపాధ్యక్షులు బిరదవోలు. అజయకుమార్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తురక. అంకయ్య, మనుబోలు మండల కన్వీనర్ రాము ఆచారి, జిల్లా కో ఆర్డినేటర్ గణపతి మరియు నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర-లింగసముద్రం: క్రిస్మస్ పండుగ సందర్భంగా లింగసముద్రంలోని ఎస్సీ ఎస్టీ బిసి పేదలకు గూడూరు దేవమ్మ జ్ఞాపకార్థం ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ సురేష్ బాబు రగ్గులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు ఎందరో విద్యార్థులను మేధావులుగా బావి భారత పౌరులుగా తీర్చిదిద్ది ఇటీవల కాలంలో మృతి చెందిన ప్రధానోపాధ్యాయిని గూడూరు దేవమ్మ జ్ఞాపకార్థం పెద్ద కుమారుడు గూడూరు సురేష్ బాబు ప్రస్తుతం ఆదాయశాఖ పన్ను శాఖలో అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తూ, లింగసముద్రం మండలంలోని పంచాయతీ పరిధిలో ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలో నిరుపేదలకు గత ఏడాది మాదిరిగానే ఏడాది కూడా క్రిస్మస్ పండుగ సందర్భంగా 75 కుటుంబాలు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది మండలంలోని బలిజ పాలెం గ్రామానికి చెందిన సురేష్ బాబు లింగసముద్రం కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని అంచలంచలుగా ఎదిగి నేడు ఉన్నత స్థానంలో ఉన్నారు అయితే పేదలకు దుప్పట్లు పంపిణీలో సోమవారం ఉదయం పాల్గొని పేదలకు దుప్పట్లు పంపిణీ ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూరి మెట్ల బాలకోటయ్య మాజీ సర్పంచి ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు దేవంగత దేవమ్మ మేనల్లుడు రావినూతల రాజ్ కుమార్, బక్క ముంతల ఓంకారం, బల్లి శివరంజని తదితరులు పాల్గొన్నారు

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: స్థానిక ఉప్పు చెరువు రోడ్డు లోని షాలేము ప్రార్థనా మందిరంలో జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి డిసిహెచ్ మాలకొండయ్య అధ్యక్షత వహిం చారు ముఖ్యఅతిథిగా ఎస్కే రఫీ వైసీపీ పట్టణ అధ్యక్షులు చీరల దాతగోనుగుంట వెంకటేశ్వర్లు తిమోతి దుప్పట్ల దాత హాజరైరి. దివ్యాంగ సేవా సమితి ప్రెసిడెంట్ చనమాల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శీలం వెంకటేష్, కోశాధికారి నూకతోటి హరిబాబు, పాస్టర్ సామ్యేల్ రాజు, విశ్వ, మైత్రేష్, నితీష్, చరణ్ తేజ ,తేజ శ్రీహరి, నూనె శీను, ఆర్ఎంపీ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ రోజనకూడా అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: క్రిస్మస్ పర్వదినం నాడు అంగన్వాడీల సమ్మె కొనసాగింది. నెల్లూరువైఎంసిఏ గ్రౌండ్ వద్దనున్న జీసస్ విగ్రహం ముందు సోమవారం అంగన్వాడీలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యమంత్రి మనసును జీసస్ అయినా మార్చాలని, తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేలా చూడాలని వారు ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా వి.ఆర్.సి సెంటర్ నుండి వైఎంసిఏ గ్రౌండ్స్ వరకు వారు నిరసన ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీల సమ్మెకు ఐసిడిఎస్ మాజీ కోఆర్డినేటర్ నంది మండలం భానుశ్రీ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అంగన్వాడీలపై అనుసరిస్తున్న మొండి వైఖరి విడనాడాలని, వారి కష్టాలను ప్రభుత్వం ఆలకించి సత్వరమే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.

అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో చక్రం

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనెల 24, 25 తేదీలలో రామయ్య పట్నంలో జరిగిన 43వ ఏపీ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ముత్తుకూరు పంచాయతీ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు తృతీయ స్థానంలో నిలిచాడు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఏపీ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో 40 ఏళ్ల వయసు విభాగంలో తనకు 100 మీటర్ల పరుగు పందెంలో, ట్రిపుల్ జంప్ లో తృతీయ స్థానం దక్కిందని ఆయన తెలిపారు. ఆదుదూ ఆంధ్ర స్ఫూర్తితో ఈ పోటీలలో తాను పాల్గొన్నా న నీ ఆయన తెలిపారు. ఒకవైపు ముత్తుకూరు మేజర్ పంచాయతీ లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే, మరోవైపు క్రీడలు పట్ల ఆసక్తితో నిరంతరం క్రీడలు ఆడుతూ ఈ పోటీల్లో పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు. తాను తృతీయ స్థానం పొందినందుకు తనకు మెరిట్ సర్టిఫికెట్‌ను, బహుమతిని కూడా నిర్వాహకులు అందజేశారని ఆయన తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొని విజయం సాధించినందుకు మండలంలోని పలు పంచాయతీ కార్యదర్శులు , వివిధ పార్టీల నాయకులు, అధికారులు , శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పీహెచ్‌సి డాక్టర్స్ అసోసియేషన్
జిల్లా అధ్యక్షుడిగా అమరేంద్ర నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: పీ హెచ్‌సిడాక్టర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ సి అమరేంద్ర నాథ్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు. ఎన్నికల్లో ఆయనను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి డాక్టర్ పి దయాకర్ తెలిపారు. అమరేంద్ర నాథ్ రెడ్డి రామతీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా జలదంకి పిహెచ్ సి వైద్యాధికారి ఏ శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ట్రెజరర్ గా రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బాలచంద్రారెడ్డి, పబ్లిసిటీ కార్యదర్శిగా నరసింహారావు, సంయుక్త కార్యదర్శిగా ముగ్గురు, జిల్లా ఉపాధ్యక్షులుగా ఇద్దరు, ఈసీ మెంబర్లుగా ఏడుగురిని ఎన్నుకున్నారు. ఇదిలా ఉండగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అమరేంద్ర నాథ్ రెడ్డి గతంలో రెండుసార్లు నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారిగా పనిచేశారు. గౌతం లో అమరేంద్ర నాథ్ రెడ్డి ప్రభుత్వ వైద్యుల సంఘం కోశాధికారిగా రెండుసార్లు పనిచేశారు. ఈ సందర్భంగా అమరేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ పి హెచ్ సి వైద్యుల సమస్యలపై స్పందిస్తామని తెలిపారు. తనను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు వైద్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు

మా మొర ఆలకించండి ముఖ్యమంత్రి గారు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీల ఆందోళన 14వ రోజు కు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు ముఖ్యమంత్రి మీకు చేతులెత్తి దండం పెడతాం మా మొర ఆలకించండి.మేము ఆకలితో అలమటించిపోతున్నాం. మాకు ప్రాణ భిక్షపెట్టండి. ప్రస్తుతం మీరు ఇచ్చే జీతాలు మీరు పెంచిన ధరలకే సరిపోతున్నాయి మాకు తినడానికి తిండి లేని పరిస్థితి ఏర్పడింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా మీరు పండుగ కానుకగా మా జీతాలు పెంచి మాకు బ్రతకడానికి అవకాశం కల్పించమని అంగన్వాడీలు ప్రాధేయపడ్డారు. అంగన్వాడీ యూనియన్ లీడర్లు ఎస్ కే పద్మజ,యం. పద్మ,కత్తి, బుజ్జమ్మ, హేమ,శ్రీదేవి, ప్రసన్న,సావిత్రి, సునీత, కే శైలజ, ఎస్.కే.షాహీనా, డి. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: క్రీస్తు జననం సుపరిపాలనకు సత్యమార్గం పలు చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులుచర్చిలకుఅవసరమైన వసతులు,సదుపాయాలను వెంటనే సమకూర్చినమాజీ మంత్రి నారాయణ చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన నారాయణ, రమాదేవి దంపతులు శాంతిస్వరూపుడైన యేసుక్రీస్తు సందేశం, ఆయన అనుసరించిన సుపరిపాలన ఆదర్శనీయమని క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని పలు చర్చిలను మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులతో కలిసి టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సందర్శించారు. చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వారు పాల్గొని, ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నగర నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ సింహపురి కాలనీలో ఉన్న ద గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం 6వ డివిజన్ అరుంధతి పాలెంలోని పరలోక సన్నిధి చర్చిని సందర్శించారు. తదనంతరం 13వ డివిజన్ యనమలవారిదిన్నెలోని ఆర్.సి.ఎం. చర్చిలో జరిగిన ప్రార్థనలకు హాజరయ్యారు. అదేవిధంగా పలు చర్చిలను వారు సందర్శించి క్రైస్తవ సోదర, సోదరీమణులతో కలిసి ప్రార్థనలు చేసి అక్కడి ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఫాస్టర్లు, క్రైస్తవ సోదరులు, టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, బోకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి అందరికీ నారాయణ దంపతులు పంచిపెట్టారు. అనంతరం ఆయా అవసరమైన వసతులు, సదుపాయాలను కనుక్కొని వాటిని వెంటనేవారు అందజేశారు. దీంతో ఫాస్టర్లు, క్రైస్తవసోదర,సోదరీమణులు నారాయణ, రమాదేవి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ క్రీస్తు జననం సర్వజనులను శాంతిమార్గంలో నడిపిందన్నారు.ప్రజలకుసుపరిపాలన అందించేందుకే దైవదూతగా యేసుక్రీస్తు భువిపై అవతరించారని తెలిపారు మహాత్మాగాంధీ, శాంతిమార్గంలో దేశానికిస్వాతంత్ర్యంతీసుకొచ్చేందుకు క్రీస్తు అనుసరించిన సత్యమార్గమే ఆదర్శనీయమన్నారు. బైబిల్‌లోని ప్రతివాక్యం అనుసరణీయమని చెప్పారు. ప్రభు సత్యసందేశమార్గంలో రానున్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుపరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ యేసుప్రభు ఆశీస్సులు చంద్రబాబునాయుడుకు, పొంగూరు నారాయణకు, ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డి పలువురు ఫాస్టర్లు, క్రైస్తవ సోదర, సోదరీమణులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : క్రైస్తవ సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఆత్మకూరు మున్సిపల్, పలు పంచాయతీలలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ప్రార్థనా మందిరాలకు చేరుకున్న క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి ఫాదర్ లు బైబిల్ ద్వారా దైవ సందేశాన్ని వారికి వినిపించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని సెంటినరి తెలుగు బాప్టిస్టు చర్చి, పూనిత చిన్న తెరసమ్మ చర్చిలతో పాటు పలు ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవ సోదరులు దానధర్మాలు నిర్వహించారు. నెల్లూరుపాలెం టిడ్కో అపార్టుమెంటులో పాస్టర్ స్టీఫెన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. పేదలకు అన్నదానం చేశారు. పొదిలి పుల్లయ్య, పిరమిడ్ ధ్యాన కేంద్రం మాస్టర్ రవి, పాస్టర్ ఇమ్మానియేలు పాల్గొని క్రీస్తు బోధనలు చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం
: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర ఆత్మకూరు :: పేద, మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని, ఆపత్కాలంలో అండగా నిలుస్తుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.చేజర్ల మండలం నాగులవెలటూరు గ్రామానికి చెందిన ఇనుకుర్తి విజయబాబు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికిముఖ్యమంత్రిసహాయనిధి మంజూరుచేయించాలనివిన్నవించారు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా విజయ్ బాబుకు మంజూరు చేయించి, మంజూరైన రూ. 65వేల చెక్కును ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సోమవారం నెల్లూరు మేకపాటి కార్యాలయంలో బాధితునికి అందచేశారు. ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా నిలుస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.